
సంక్షేమ పథకాల అమలు ఘనత జగనన్నదే

- వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్
- పాములపాడు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



పాములపాడులో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్



వీవర్స్‌కాలనీలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో గంజి చిరంజీవి తదితరులు



తక్కెళ్లపాడులో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎం.శివరామిరెడ్డి, సర్పంచి విజయలక్ష్మి



తుళ్లూరు మండలం దొండపాడులో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



మంగళగిరిలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరాజు



ఉండవల్లిలో సంక్షేమ బోర్డును ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ రూరల్ అధ్యక్షులు మున్నంగి



పెదపాలెంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సంతోషరూపవాణి, జెడ్పీటీసీ అరుణ

పాములపాడు(తాడికొండ): దేశంలోనే ఆదర్శవంతమైన పథకాలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదే అని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. తాడికొండ మండలం పాములపాడులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నూరుశాతం అమలు చేసిన తరువాతే సీఎం వైఎస్ జగన్ ఓటు అడుగుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వాలు ఎప్పుడైనా ఇచ్చిన హామీలు నెరవేర్చాయా అని ప్రశ్నించారు. నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధి, ప్రతి ఇంటికీ అందిన సంక్షేమ లబ్ధిని చూసి ప్రజలు సీఎం వైఎస్ జగన్ మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని అనుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి బిక్కి శివరామకృష్ణ, పార్టీ మండల అధ్యక్షులు బొర్రా వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ తాళ్ల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ బండ్ల పున్నారావు, మార్కెట్ యార్డు చైర్మన్ చిమటా పూర్ణచంద్రరావు, మాజీ యార్డు చైర్మన్ కొమ్మినేని రామచంద్రరావు, కొండా మోహన్, పరుచూరి నారాయణ పాల్గొన్నారు.

తుళ్లూరు మండలంలో...

తుళ్లూరు మండలం దొండపాడులో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సీనియర్ నాయకులు కొప్పుల శేషగిరిరావు ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్రా వెంకట శివారెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు కొమ్మినేని దత్తు, సొసైటీ అధ్యక్షుడు కొమ్మినేని అప్పారావు, జేసీఎస్ మండల కన్వీనర్ బండి ప్రసాద్, కొప్పుల అంద్రేయప్ప, బెజ్జం రాంబాబు పాల్గొన్నారు.

మంగళగిరి: సంక్షేమ పథకాలు అందాలన్నా ప్రజలు జీవితాలు మారాలన్నా మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే ఉండాలని వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. నగరంలోని ఐదో వార్డు గ్రామ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ఆకురాతి రాజేష్ అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలను అందించారని చెప్పారు. కుటుంబాలు ఆర్థికాభివృద్ధి సాధించేలా చర్యలు తీసుకున్న వైఎస్ జగన్‌కు అండగా ఉండాలని కోరారు. పార్టీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు గంజి చిరంజీవి, జిల్లా అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, కార్యక్రమంలో కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరాజు, పట్టణ జేసీఎస్ కన్వీనర్ ఎండీ ఫిరోజ్, నాయకులు సంకె సునీత, మల్లవరపు సుధారాణి, గుంటి విజయలక్ష్మి, రేఖా వకుళాదేవి, దామర్ల కుబేరస్వామి, సాలి ప్రశాంత్, మలక్ బాబు పాల్గొన్నారు.

మంచి జరిగితేనే ఆశీర్వదించండి

తాడేపల్లిరూరల్: మీ కుటుంబంలో మంచి జరిగితేనే నన్ను ఆశీర్వదించండి అని అడిగే దమ్మున్న నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, అందుకే రాష్ట్రానికి మళ్లీ ఆయనే ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని వైఎస్సార్ సీపీ రూరల్ అధ్యక్షుడు మున్నంగి వివేకానంద రెడ్డి అన్నారు. ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి రూరల్ ఉండవల్లి– 2వ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముందుగా ఉండవల్లి సచివాలయం 2లో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివేకానందరెడ్డి మాట్లాడుతూ జగనన్న రాష్ట్ర ముఖ్యమంత్రిగా సంతకం చేసినప్పటి నుండి రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సెక్రటరీలు రాధాకుమారి, ప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు దంటు బాలాజీరెడ్డి, కొల్లు మునసలారెడ్డి, అనిల్, బాబు, శ్రావణ్‌కుమార్, బత్తుల ప్రభుదాస్ పాల్గొన్నారు.

మహానాడులో....

తాడేపల్లి పట్టణ పరిధిలోని మహానాడు ఒకటో సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డెప్యూటీ కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డి హాజరయ్యారు. గత నాలుగు సంవత్సరాల్లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తాడేపల్లి 1వ సచివాలయ పరిధిలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలతో పాటు చేసిన అభివృద్ధిని వివరించారు.

దుగ్గిరాల మండలంలో....

దుగ్గిరాల మండల పరిధిలోని పెదపాలెంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహించారు. తొలుత పెదపాలెం సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు. ఎంపీపీ దానబోయిన సంతోషరూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు ఎం.అరుణ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ జగనన్న మరలా ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధితో పాటు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచి పాటిబండ్ల కృష్ణప్రసాద్, పంచాయతీ కార్యదర్శి వెంకటరావు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రభుత్వ కృషి

ఫిరంగిపురం: గ్రామాభివృద్ధికి ప్రభుత్వ కృషి మరువలేనిదని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఎం.శివరామిరెడ్డి అన్నారు. మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలోని సచివాలయం వద్ద మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శివరామిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ కృషిని ఆయన కొనియాడారు. అనంతరం గ్రామాభివృద్ధికి అందిన పథకాలు, నిధుల వివరాలు తెలియజేసే బోర్డును శివరామిరెడ్డి, సర్పంచి మేరువ విజయలక్ష్మి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎం.విజయలక్ష్మి, ఈశ్వరరెడ్డి, ఇందూరు శ్రీనివాసరెడ్డి, ఎస్.నాగమణి, జీవరత్నం, సి.హెచ్.శ్రీనివాసరెడ్డి, జగన్ మోహన్‌రెడ్డి, అయ్యప్పరెడ్డి, రామకోటయ్య, వెంకట్రావు, జి.వెంకటరెడ్డి, జి.వీరారెడ్డి, ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ, సత్యనంద్, సూపరింటెండెంట్ రవిబాబు, కార్యదర్శి వెంకట్రావు, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

క్లుప్తంగా

మేరికపూడిలో వైఎస్సార్ పొలంబడి

ఫిరంగిపురం: మండలంలోని మేరికపూడిలో డాక్టర్ వైఎస్సార్ పొలంబడి, క్షేత్రప్రదర్శన మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన వ్యవసాయశాఖ ఉపసంచాలకుడు ఎంసీహెచ్ బాలునాయక్ మాట్లాడుతూ సమగ్ర వ్యవసాయ పద్ధతులు ద్వారా తక్కువ ఖర్చుతో ప్రత్తి అధిక దిగుబడి సాధించవచ్చని చెప్పారు. రసం పీల్చు పురుగు నివారణకు కాండం పూత పద్ధతి, తెల్లదోమ నివారణకు వేప గింజల కషాయం, పసుపు రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేయవచ్చన్నారు. గులాబీ రంగు పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో సహాయ సంచాలకుడు ఎం.వెంకటేశ్వర్లు, ఏఓ కిరణ్మయి, టి.శ్రీనివాసరావు, జె.వాసంతి, సుభాని పాల్గొన్నారు.

అధికారులపై టీడీపీ కార్యకర్తల దౌర్జన్యం

తాడేపల్లిరూరల్: తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలో ఉండవల్లి సచివాలయం-2లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమం జరుగుతున్న సమయంలో అధికారులు మాట్లాడుతుండా టీడీపీ కార్యకర్తలు వచ్చి అధికారులను అడ్డుకున్నారు. సమస్యలు ఏమైనా ఉంటే అర్జీ రూపంలో ఇస్తే సంబంధిత అధికారులకు తెలియజేస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ వారి మాటలు పట్టించుకోకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే ఆర్కేను దూషిస్తూ అక్కడ ఉన్న వారిని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేశారు. అధికారులు ఎంత చెప్పినా వినకుండా వారిపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రెచ్చిపోయారు. మా ప్రభుత్వం వస్తే మీ సంగతి తేలుస్తాం ఐదు నెలలు ఆగండి అంటూ అధికారులతో పాటు అక్కడకు వచ్చిన ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. పోలీసులు వచ్చి టీడీపీ కార్యకర్తలను అడ్డుకుని అక్కడి నుంచి తరలించారు.

పొన్నెకల్లు ఉర్దూ పాఠశాల తనిఖీ

పొన్నెకల్లు(తాడికొండ): తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామంలోని మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలను ఉప తనిఖీ అధికారి ఎండీ ఖాసిం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఆయన పదార్థాలను పరిశీలించి పలు సూచనలిచ్చారు. పుస్తకాలను పరిశీలించి వారితో మాట్లాడి సామర్థ్యాలను పరిశీలించారు. రానున్న సమ్మేటివ్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని, రికార్డులు పక్కాగా నిర్వహించాలని సూచించారు.

స్వాతంత్య్రంలో గ్రంథాలయాలు కీలక పాత్ర



ఐనవోలు(తాడికొండ): భారత స్వాతంత్య్ర పోరాటంలో గ్రంథాలయాలు కీలక పాత్ర వహించినట్లు తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మిని పేర్కొన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా ఐనవోలు వీఐటీ- ఏపీ వర్సిటీలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ పద్మిని మాట్లాడుతూ భారతదేశ ప్రజలను స్వాతంత్య్రం వైపు ప్రేరేపించడంలో గ్రంథాలయాలు ప్రజలలో పఠన అలవాట్లను మెరుగుపరచడంలో ప్రముఖ పాత్రను పోషించాయన్నారు. నాటి రోజుల్లో ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ వనరుల ప్రభావంతో పఠన అలవాట్లు క్షీణించాయని, ప్రతి ఒక్కరూ పఠనాశక్తిని పెంపొందించుకోవాలన్నారు. వర్సిటీ వీసీ డాక్టర్ ఎస్వీ కోటారెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్యలో వీఐటీ- ఏపీ లైబ్రరీ పాత్రను తెలియజేసి జాతీయ స్థాయి ర్యాంకింగ్స్‌లో విశ్వ విద్యాలయం యొక్క అభివృద్ధి చెందుతున్న పాత్రను తెలియజేశారు. కార్యక్రమంలో వర్సిటీ గ్రంథాలయాధికారి డాక్టర్ సీహెచ్ వీరాంజనేయులు, డాక్టర్ వినిత్ సహోరా పాల్గొన్నారు.

దిశ యాప్‌పై అవగాహన

తాడికొండ: బాలికలు దిశ యాప్‌పై అవగాహన పెంపొందించుకోవాలని తుళ్లూరు సీఐ ఆనందరావు అన్నారు. అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని గుడ్ షెపర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తుళ్లూరు ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దిశ యాప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ బి.శివన్నారాయణ, తహసీల్దార్ కల్యాణి మాట్లాడుతూ బాల బాలికలు చిన్ననాటి నుంచే క్రమశిక్షణతో పాటు తల్లిదండ్రులు, గురువులకు గౌరవిస్తూ ఎంచుకున్న లక్ష్యం కోసం కష్టపడి చదవాలని సూచించారు. కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్లు ఎం.హృదయరాజు, ఏపీఎం చిన వీరయ్య, సీడీపీఓ ప్రసూన, గుడ్ షెపర్డ్ కాన్వెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన కారు

బెటాలియన్ ఏఎస్ఐకి తీవ్ర గాయాలు

మంగళగిరి: నగరంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్(ఏపీఎస్పీ బెటాలియన్ రోడ్డు)లో మంగళవారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఏఎస్ఐ గాయపడ్డాడు. బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్న సీఐ కారు, ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఏఎస్ఐ వాహనాన్ని ఢీకొట్టింది. ద్విచక్ర వాహనంపై ఉన్న ఏఎస్ఐకు తీవ్ర గాయాలు కాగా వెంటనే చికిత్స నిమిత్తం ఎయిమ్స్‌కు తరలించారు.

పంట కాలువల్లో మురుగునీరు కలవకుండా చర్యలు


కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

తాడేపల్లిరూరల్: రైతులకు అవసరాలు తీర్చే పంట కాలువల్లో మురుగునీరు కలవకుండా అన్ని శాఖలు కలసి ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. తాడేపల్లి ఎంటీఎంసీ కార్యాలయంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే, ఇరిగేషన్, డ్రెయినేజ్, కార్పొరేషన్ అధికారులతో సంయుక్త సమావేశం మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఏ ఏ ప్రాంతాల్లో ఎంటీఎంసీ నుంచి ఇతర ప్రాంతాల నుంచి మురుగునీరు పంటకాలువల్లో కలుస్తోంది అనే విషయాన్ని ఇరిగేషన్, కార్పొరేషన్ అధికారులు సంయుక్తంగా సర్వే చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం తాడేపల్లి కార్పొరేషన్ నుంచి మురుగునీరు ఎలా మళ్లించాలనే విషయంపై ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. తాడేపల్లి పట్టణ పరిధి నుండి మురుగునీటిని బయటకు తరలించాలంటే ఇరిగేషన్ వారు గుంటూరు చానల్‌కు అనుసంధానంగా ఉన్న డ్రైనేజీ కాలువలోకి పంపించాలని సూచించారు. ఆ ప్రక్రియను చేపట్టాలంటే రైల్వే, జాతీయ రహదారుల శాఖల నుంచి అనుమతి పొందాల్సి ఉందని ఎమ్మెల్యే ఆర్కే తెలియజేయడంతో కనకదుర్గ వారధి రేపల్లె కరకట్ట వెంబడి మురుగు నీటిని తరలించే విధంగా కచ్చా డ్రైన్ ఏర్పాటు చేయలేని పక్షంలో కార్పొరేషన్, ఇరిగేషన్, డ్రైనేజీ అధికారులు చర్చించి అవకాశం ఉన్నచోట మురుగు నీటి ట్రీట్‌మెంట్‌ప్లాంట్ ఏర్పాటు చేసేవిధంగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల రెడ్డి మాట్లాడుతూ గుంటూరు జిల్లాలోని కార్పొరేషన్ పరిధిలో ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్న సమస్యను పరిష్కరించాలంటే అన్ని శాఖల అధికారులు కలసికట్టుగా పనిచేయాలని, ఈ సమస్యపై రెండు మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంటీఎంసీ కమిషనర్ నిర్మల్ కుమార్, తాడేపల్లి తహసీల్దార్ నాగిరెడ్డి, గుంటూరు ఇరిగేషన్ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, ఈఈ మల్లికార్జునరావు, రేపల్లె డివిజన్ ఇరిగేషన్ డ్రైనేజి ఈఈ వెంకటరత్నం, ఇరిగేషన్ కేఎల్‌డబ్ల్యూ డీఈ ప్రసాద్, ఏఈ వనిత, కార్పొరేషన్ డి.ఇ. కృష్ణారెడ్డి, టౌన్ ప్లానింగ్ వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్‌రాజు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం



మాట్లాడుతున్న కత్తెర సురేష్‌కుమార్, వేదికపై బ్రహ్మానందరెడ్డి తదితరులు

ఫిరంగిపురం: క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో దోహదపడతాయని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కత్తెరసురేష్‌కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సెయింట్‌పాల్స్ ఆడిటోరియంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు మేలు చేస్తున్న గొప్పనాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. క్రీడలు ద్వారా ప్రతి ఒక్కరికి ఆరోగ్యంతో పాటు మానసిక ఉత్సాహం కలుగుతుందని చెప్పారు. గ్రామంలో 15 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ పోటీలలో పాల్గొనవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజల అవసరాలు గుర్తించి వారికి విద్య, వైద్యం, రైతులకు నాణ్యమైన విత్తనాలు, విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యాబోధన, ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం వంటివి అందించారన్నారు. అంతేకాకుండా గ్రామీణస్థాయిలో ఆడుదాం ఆంధ్రా ద్వారా క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా శారీరక దృఢత్వానికి, మానసిక రుగ్మతలు దూరం కావడానికి ఎంతో దోహదం చేస్తాయని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, ఎంపీపీ షేక్ షహేలానర్గీస్, పార్టీ మండల అధ్యక్షులు మార్పుల శివరామిరెడ్డి, శేషగిరిరావు, వంశీకృష్ణ, వెంకటేశ్వరరెడ్డి, శివారెడ్డి, నాయకులు చిట్టా అంజిరెడ్డి, పి.జేమ్స్ ఇన్నయ్య, పాలపాటి రఘు, డి.సురేష్, డి.మెల్కియా, ఎం. సుధాకరరెడ్డి, కె.ఆనంద్, ఎ.రత్నం, పి.చిన్న, చేవూరి రామమోహన్‌రెడ్డి, రఫీ, ఎస్.చిన్నప్ప, కె.అప్పిరెడ్డి, చౌదయ్య, యల్లారెడ్డి, తహసీల్దార్ పద్మనాభుడు, ఇన్‌చార్జి ఎంపీడీఓ విలియమ్స్, ఎంఈఓలు మహబూబ్ సుభాని, రవికాంత్, అబ్బాస్, రమణ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలు పక్కాగా రూపొందించాలి

జేసీ రాజకుమారి

మంగళగిరి: ఓటర్ల జాబితాలను పక్కాగా రూపొందించాలని కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జాయింట్ కలెక్టర్ బి. రాజకుమారి ఆదేశించారు. నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలో ఓటర్ల జాబితాలపై అధికారులతో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులుపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని కోరారు. బీఎల్‌ఓలతో ఎప్పటికప్పుడు జాబితాలపై చర్చించి ఎలాంటి తప్పులు లేకుండా జాబితాలను రూపొందించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసినప్పుడు ప్రజలందరికి తెలిసేలా ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రజలు తమ పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించిన సమయంలో తమ ఓటును సరి చూసుకోవడంతో పాటు తప్పులుంటే బీఎల్‌ఓ దృష్టికి తీసుకెళ్లి సరిచేయించుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని వివరించారు. ఓటర్ల జాబితాల మార్పులు చేర్పులపై ఎప్పటికప్పుడు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించడంతో పాటు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ నిర్మల్ కుమార్, ఎలక్టోరల్ ఆఫీసర్ లక్ష్మీకుమారి, అసిస్టెంట్ ఎలక్టోరల్ ఆఫీసర్, నగర అడిషనల్ కమిషనర్ కె.హేమామాలిని, డెప్యూటీ కమిషనర్ బి.శివారెడ్డి, మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల తహసీల్దార్లు జీవీ రామ్‌ప్రసాద్, నాగిరెడ్డి, మల్లీశ్వరి పాల్గొన్నారు.

ప్రభుత్వంపై అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యక్తి అరెస్ట్

మంగళగిరి: సామాజిక మాధ్యమాలలో ప్రభుత్వంపైనా, ముఖ్యమంత్రి కుటుంబంపైనా అసభ్యకర పోస్టులు పెట్టిన యువకుడిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరు జిల్లా పెదవడ్లపూడికి చెందిన గుదె రాము కొంత కాలంగా సామాజిక మాధ్యమాలలో ప్రభుత్వంపైన వ్యతిరేక పోస్టులు పెట్టడంతో పాటు ముఖ్యమంత్రి కుటుంబం, వైఎస్సార్ సీపీ నాయకులపై అసభ్యకర పోస్టులు పోస్ట్ చేస్తున్నట్లు గుర్తించిన అధికారులు మంగళవారం రాముని అరెస్ట్ చేసి సీఐడీ కార్యాలయానికి తరలించారు.

మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన

తాడేపల్లిరూరల్: కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి మండల విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు మాదక ద్రవ్యాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నవజీవన్ బాలభవన్ ప్రోగ్రాం మేనేజర్ గొళ్ళమూడి శేఖర్‌బాబు మాట్లాడుతూ మత్తు పదార్థాల వలన విద్యార్థులు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, సరదాగా అలవాటు చేసుకుని చివరకు వాటిని బానిసలు అవుతున్నారని అన్నారు. తాడేపల్లి మండల విద్యాశాఖ అధికారి శాంతకుమారి మాట్లాడారు. కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ జోనల్ కో ఆర్డినేటర్ బి.రమేష్ పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలి

ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు



కాజలో నిర్మాణంలో ఉన్న డొంక రోడ్డు, సిమెంట్ రోడ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు

మంగళగిరి: నగరంలో చేపట్టిన రోడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) నగర పాలక సంస్థ అధికారులకు సూచించారు. నగర పరిధిలోని కాజలో రూ.25 లక్షలతో చేపట్టిన గుంటూరు చానల్ కరకట్ట రోడ్డు, పుల్లయ్య నగర్‌లో రూ.35 లక్షలతో చేపట్టిన రోడ్ల నిర్మాణాలను ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మంగళవారం పరిశీలించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ నాణ్యతలో రాజీపడకుండా పనులు వేగవంతం చేయాలని సూచించారు. మరో డొంక రోడ్డు నిర్మాణం చేయాలని రైతులు వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఆయన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం నేతన్న సర్కిల్(ఎన్ఆర్ఐ) జంక్షన్‌లో ఏర్పాటు చేస్తున్న నేతన్న విగ్రహం ఏర్పాటు పనులు పరిశీలించారు.

ఎన్కాస్ సర్టిఫికేట్ పొందేలా..

నగర పరిధిలోని చినకాకాని జాతీయ రహదారి వెంట ఉన్న వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్(ఎన్కాస్) సర్టిఫికేట్ పొందేలా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే ఆర్కే సూచించారు. సెంటర్‌ను ఆయన సందర్శించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ డీఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్, అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ ముబీనా, పార్టీ పట్టణ కన్వీనర్ ఆకురాతి రాజేష్, రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు గంజి చిరంజీవి, మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ అన్నపురెడ్డి బ్రహ్మారెడ్డి, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ పల్నాటి నాగేశ్వరరావు, స్థానిక పార్టీ నాయకులు భీమిరెడ్డి కోటిరెడ్డి, ఆర్ల బ్రహ్మయ్య, ఆర్ల రామయ్య, మందా విజయ్ బాబు పాల్గొన్నారు.

పంట కాలువలను పరిరక్షించాలి

తాడేపల్లిరూరల్: కార్పొరేషన్ పరిధిలో ఉన్న పంటకాలువలను పరిరక్షించాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కోరారు. మంగళవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎంటీఎంసీ కమిషనర్ నిర్మల్ కుమార్‌తో కలసి విస్తృతంగా పర్యటించారు. కుంచనపల్లిలోని ఆంధ్రరత్న పంపింగ్ స్కీమ్ నుంచి దిగువ ప్రాంతంలోని కుంచనపల్లి, ప్రాతూరు, గుండిమెడ, చిర్రావూరులకు సాగునీరు అందిస్తున్న కాలువలో చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రపరచాలని కోరారు. త్వరలోనే తాడేపల్లి ప్రాంతంలో ఉన్న ప్రజలకు పూర్తి స్థాయిలో కృష్ణాజలాలు అందించే విధంగా ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో డెప్యూటీ కమిషనర్ బి.శివారెడ్డి, డి.ఇ. కృష్ణారెడ్డి, ఎ.ఇ. కిషోర్, వైఎస్సార్ సీపీ పట్టణ, రూరల్ అధ్యక్షులు బి.వేణుగోపాల స్వామిరెడ్డి, ఎం.వివేకానంద రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.డేవిడ్ రాజు, నాయకులు ఎ.నాగయ్య, ఎం.రాంబాబు, జి.తాతయ్య, దుర్గారావు, జె.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు బాప్టిస్ట్ చర్చి ప్రతిష్టా మహోత్సవం



తాడేపల్లిరూరల్: నగర పాలక సంస్థ పరిధిలోని తాడేపల్లి ముగ్గురోడ్‌లోని తెలుగు బాప్టిస్ట్ చర్చి 12వ ప్రతిష్టా మహోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ రెవ. డేవిడ్ విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తాడేపల్లి పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్‌రాజు, తాడేపల్లి పట్టణ వైఎస్సార్ సీపీ సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్ పాల్గొని సంఘస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగు బాప్టిస్ట్ సంఘ కాపరి కె.కె.రవికుమార్, సంఘ అధ్యక్షులు రామచంద్రపు జర్సన్, సెక్రటరి దర్శనపు శామ్యూల్, జమ్ములపూడి సుధాకర్, పోగు సాల్మన్, బుర్ర సంసోన్, కురగంటి అనిల్, ధూపాటి బెంజిమన్, సంఘ పెద్దలు బోయిన పల్లి క్రీస్తుదాసు, చిలుక రూబేన్, కటికల యోహాను, జీరా అశోక్ పాల్గొన్నారు.

కార్మిక కర్షక మహా ధర్నాను జయప్రదం చేయండి

రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు

తాడేపల్లిరూరల్: బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహించనున్న కార్మిక కర్షక మహాధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు కోరారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని మేకా అమరారెడ్డి భవన్‌లో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కార్మికులు సాధించుకున్న చట్టాలను కాలరాస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మహాధర్నా ప్రచార బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నవంబర్ 27, 28 తేదీల్లో విజయవాడ, జింఖానా గ్రౌండ్‌లో జరిగే మహాధర్నాలో రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, సీపీఎం రూరల్ మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దర్శనపు శామ్యూల్, సీపీఐ నాయకులు తుడిమెల వెంకటయ్య, ప్రజా సంఘాల నేతలు సోలా ముత్యాలరావు, దొంతిరెడ్డి విజయభాస్కరరెడ్డి, యనమాల బర్నబాస్, భీమవరపు దశరథరామిరెడ్డి, ఎస్.దుర్గారావు, కె.వెంకటయ్య పాల్గొన్నారు.